
క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

బీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరించిన కేటీఆర్

రామగిరి, జనవరి 32: బీఆర్‌టీయూ 2025 క్యాలెండర్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబుయాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో శాసన మండలిలో బీఆర్ఎస్ పక్ష నేత మధుసూదనాచారి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రూప్‌సింగ్, పార్టీ రాష్ట్ర నాయకులు నారాయణ, మారయ్య, హమాలీ శ్రీను, నిర్మలారెడ్డి, శివశంకర్, యువరాజు, దానకర్ణాచారి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలు పెంచాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

వైద్యాధికారితో మాట్లాడుతున్న కలెక్టర్

నకిరేకల్, జనవరి 22 : ప్రభుత్వ ఆస్పత్రిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం నకిరేకల్ మండలం ఓగోడు పీహెచ్‌సీని ఆమె తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగుల వివరాలను, అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్ రిజిస్టర్‌ను పరిశీలించారు. పీహెచ్‌సీలో ప్రసవాలు ఎందుకు చేయడం లేదు? జీరో డెలివరీలు ఎందుకు ఉన్నాయి అని వైద్యాధికారిని కలెక్టర్ ప్రశ్నించారు. సీహెచ్‌సీకి గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద ప్రజలే ఎక్కువగా వస్తున్నారని, వారికి సరైన వైద్య సేవలు అందించాలన్నారు. పీహెచ్‌సీ స్థాయిలోనే సాధారణ ప్రసవాలను ప్రొత్సహిస్తే మాతా, శిశు మరణాలను తగ్గించవచ్చన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చిన రోగులను కావాలని ప్రైవేటు ఆస్పత్రులకు పంపించినట్లు తమ దృష్టికి వస్తే డాక్టర్ల గుర్తింపును రద్దు చేస్తామని హెచ్చరించారు. ఆమె వెంట పీహెచ్‌సీ వైద్యాధికారి యోగస్వీ, డాక్టర్ శృతి, తాసీల్దార్ ఎస్‌కే జమీరొద్దీన్, సీహెచ్ఓ వరసునంద, హెచ్ఈఓ నర్సింహాచారి ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుడు రంగశాయిరెడ్డి మృతి


నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

నిడమనూరు, జనవరి 22 : మండలంలోని తుమ్మడం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు యడవల్లి రంగశాయిరెడ్డి బుధవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్‌లోని ఏఐజీ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. ఆయన పార్థీవ దేహాన్ని ఉదయం 10 గంటలకు స్వగ్రామానికి తీసుకొచ్చారు. బొక్కమంతల పహాడ్ గ్రామం నుంచి ర్యాలీగా తీసుకెళ్లి తుమ్మడంలోని ఆయన నివాసంలో ప్రజల సందర్శనార్థం ఉంచారు. రంగశాయిరెడ్డి మండల వ్యవస్థ ప్రారంభంలో నిడమనూరు తొలి మండల పరిషత్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1999లో మిర్యాలగూడ పార్లమెంట్ స్థానం నుంచి తెలుగుదేశం పార్టీ తరుపున ఎంపీగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2014 లో నిడమనూరు పీఏసీఎస్ చైర్మన్ గా సేవలందించారు.

నివాళులర్పించిన ప్రముఖులు

కాంగ్రెస్ సీనియర్ నేత కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జయవీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నోముల భగత్‌కుమార్, నల్లమోతు భాస్కర్‌రావు, జూలకంటి రంగారెడ్డి, ఆప్కాబ్ మాజీ చైర్మన్ విజయేందర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, నాయకులు రంగశాయిరెడ్డి పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

బీఆర్ఎస్ నుంచి సైదిరెడ్డి బహిష్కరణ

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నవీన్‌రావు

నకిరేకల్, జనవరి 22 : బీఆర్ఎస్ నకిరేకల్ పట్టణ అధ్యక్షుడిగా కొనసాగుతున్న యల్లపురెడ్డి సైదిరెడ్డిని ఆ పదవి నుంచి తొలగించడంతో పాటు పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు బీఆర్ఎస మండలాధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు తెలిపారు. బుధవారం నకిరేకల్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సైదిరెడ్డి కొంతకాలంగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని పేర్కొన్నారు. అతడి వ్యవహార శైలిని మార్చుకోవాలని పలుమార్లు హెచ్చరించామన్నారు. అయినా అతడి ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదేశాల మేరకు అతడిని పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. పార్టీ సభ్యులెవరైనా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, కౌన్సిలర్ పల్లె విజయ్, మాజీ ఎంపీటీసీ గుర్రం గణేశ్, నాయకులు సామ శ్రీనివాస్‌రెడ్డి, భీమనబోయిన లింగరాజు, బెజవాడ రామకృష్ణ, కొండ వినయ్, వెంకటాద్రి పాల్గొన్నారు.

మహిళా సంఘాల అభ్యున్నతికి కృషి : డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి

త్రిపురారం, జనవరి 22: మహిళా సంఘాల అభ్యున్నతికి ఏపీఎంలు, సీసీలు, వీఓఏలు, సమాఖ్య సభ్యులు కృషి చేయాలని డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళా సంఘాలు బ్యాంక్‌లో తీసుకున్న రుణాలు, పొదుపును కట్టే విధంగా చూడాలన్నారు. ఉత్తమ వీఓఏలకు పురస్కారం అందిస్తామన్నారు. సమావేశంలో ఎంపీడీఓ విజయకుమారి, ఏపీఎం అశోక్‌కుమార్, సీసీలు దేవ్‌సింగ్, హేమానాయక్, మురళి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

వధువు కావలెను
ఆర్య వైశ్య అబ్బాయి 36 M.Ed. పార్ట్ టైమ్ లెక్చరర్, వ్యవసాయం, 22 వేలు, ఆస్తి 70 లక్షలు, నల్లగొండ, వీరయ్య 9121325068, కోమట్ల అమ్మాయి కావలెను 1వ, M9HB, మునుగోడు రోడ్డు కు వ్రాయండి.
NLG-340012

WANTED
★త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327009-All

డాక్యుమెంట్ పోయినది
★కొల్లోజు రమేష్ S/o. ఈశ్వరయ్య, R/o. H.No. 5-12-501/1, శ్రీనివాస కాలనీ, బీటీఎస్ నల్లగొండ టౌన్ & డిస్ట్రిక్ట్, నేను నా తండ్రి గారైన కొల్లోజు ఈశ్వరయ్య S/o.బిక్షపతి పేరునగల ప్లాట్ డాక్యుమెంట్ (No. 6671/1999) తీసుకోని బైక్ పై రామగిరి నుండి బస్టాండ్‌కు ప్రయాణిస్తుండగా పోయినది. దొరికిన వారు సంప్ర||, 8555986384
NLG

PLOT FOR SALE
★యాదాద్రి టెంపులకి సమీపంలో మోత్కూర్ రోడ్, చీమల కొండూరులో రూ. 3,999/-లకే గజం భూమి అమ్మబడును. ఈ ఆఫర్ కొద్దిరోజులు మాత్రమే. Ph: 7989747927.
NT-327005

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | తొలిపత్రిక : 9182777638

గ్రామ సభల్లో కొనసాగిన నిరసన

- పథకాలకు అర్హుల జాబితాలో అనర్హులను చేర్చారంటూ నిరసన
- జాబితాను ప్రక్షాళన చేయాలని అక్కడే బైఠాయింపు
- పలుచోట్ల అర్ధాంతరంగా సభల ముగింపు

నిడమనూరు గ్రామసభలో అధికారులను నిలదీస్తున్న స్థానికులు

కట్టంగూర్,జనవరి 22 : ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన గ్రామసభల్లో ప్రజల నుంచి నిరసన కొనసాగింది. అర్హుల జాబితాలో అనర్హులను చేర్చారంటూ ప్రజలు అధికారులను నిలదీశారు. మండలంలోని మునుకుంట్ల, ఈదులూరు, పందనపల్లి, రామచంద్రపురం, ఎరసానిగూడెం, బొల్లేపల్లి గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. మునుకుంట్ల గ్రామసభలో లబ్ధిదారుల ఎంపిక విషయంలో కొంత సేపు గందరగోళం నెలకొంది. ఎంఈఓ అంబటి అంజయ్య లబ్ధిదారుల పేర్లు చదివి వినిపిస్తుండగా పేర్లు రాని వారు తమను ఎందుకు ఎంపిక చేయలేదని నిలదీశారు. తప్పులతడకగా ఉన్న జాబితాలో అనర్హులను తొలగించి అర్హులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. గంటకు పైగా అధికారులను అడ్డుకున్నారు.

అధికారుల నిలదీత

నిడమనూరు : మండలంలోని నిడమనూరు, ముకుందాపురం గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో అధికారులు చదివి వినిపించిన జాబితాలో తమ పేర్లు లేవంటూ ప్రజలు ఆందోళన చేశారు. అర్హుల జాబితాలో అనర్హులే ఉన్నారంటూ అధికారులను నిలదీశారు. క్షేత్రస్థాయి సర్వేలో తమ ఫొటోలు దింపిన అధికారులు పేర్లు ఎందుకు తొలగించారని ప్రశ్నించారు. ముకుందాపురం గ్రామ సభలో జాబితా తప్పుల తడకగా ఉందంటూ మండల ప్రత్యేకాధికారి కృష్ణవేణిని నిలదీశారు. తిరిగి దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించగా ఇప్పటికే రెండు సార్లు దరఖాస్తు చేసుకున్నామని, ఇంకా ఎన్నిసార్లు చేయాలని ప్రశ్నించారు. అధికారులు సమాధానం చెప్పాలని పట్టుబట్టారు. దాంతో అధికారులు సభను మధ్యలోనే ముగించి పోలీసుల రక్షణలో అక్కడ నుంచి వెళ్లిపోయారు. కార్యక్రమంలో తాసీల్దార్ జంగాల కృష్ణయ్య, ఎంపీడీఓ జి. వెంకటేశం, అధికారులు పాల్గొన్నారు.

స్థానికుల నిరసన

త్రిపురారం : మండలంలోని డొంకతండా, దుగ్గెపల్లి, సత్యనారాయణపురం, బాబుసాయిపేట గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులను వదిలేసి అనర్హులను ఎంపి చేశారని ప్రజలు అధికారులను నిలదీశారు. నిరుపేదకు సంక్షేమ ఫలాలు అందించాలి గాని నాయకులు, అధికారులు కుమ్మక్కై అనర్హులకు అందిస్తారా అని ప్రశ్నించారు. సదరు జాబితాను రద్దు చేసి రీసర్వే చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి లీలా, ఎంపీడీఓ విజయకుమారి, తాసీల్దార్ గాజుల ప్రమీల, అధికారులు పాల్గొన్నారు.

అర్హులని తేల్చని గ్రామసభలు ఎందుకు..

మర్రిగూడ : మండలంలోని తమ్మడపల్లి, వట్టిపల్లి, దామెరభీమనపల్లి, మేటిచందాపురం, అంతంపేట గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు సూచించిన వారి పేర్లే లబ్ధిదారుల జాబితాలో పెట్టారని, అర్హులని విస్మరించారని పేర్కొంటూ ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జీసీ మునయ్య, ఏఓ హేమలత, డీటీ తారకారామన్, ఎంఈఓ శ్రీనివాస్,ఎంపీఓ రవికుమార్ పాల్గొన్నారు.

మర్రిగూడ : తమ్మడపల్లిలో అధికారులను ప్రశ్నిస్తున్న గ్రామస్తులు

దేవరకొండ మండలం అంబటోనిగూడెంలో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

మిర్యాలగూడ రూరల్ : మండలంలోని తక్కెళపహాడ్ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో అర్హుల జాబితా విషయంలో గ్రామస్తులు అధికారులను నిలదీశారు. కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను మాత్రమే జాబితాలో చేర్చారని ఆరోపించారు. మండల ప్రత్యేకాధికారి దేవిసింగ్, తాసీల్దార్ హరిబాబు, ఆర్ఐ సత్యనారాయణ పాల్గొన్నారు.

దేవరకొండరూరల్ : మండలంలోని అంబటోనిగూడెంలో నిర్వహించిన గ్రామసభలో స్థానికులు నిరసన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పిన వారినే ప్రభుత్వ పథకాలకు అర్హులుగా గుర్తిస్తున్నారని ఆరోపించారు. చిత్తశుద్ధితో జాబితా తయారు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు హరికృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

గుడిపల్లి గ్రామసభలో గందరగోళం

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోనిగుడిపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభ రసాభాసగా మారింది. అధికారులు రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించగా అనర్హులకు చోటు కల్పించారని గ్రామస్తులు ఆందోళనకు దిగారు. గుడిపల్లి ఎస్ఐ నర్సింహులు వారిని సముదాయించిన వినిపించుకోలేదు. సుమారు రెండు గంటల పాటు అక్కడే బైఠాయించారు. దాంతో అధికారులు సభను అర్ధాంతరంగా ముగించాల్సి వచ్చింది. తాసీల్దార్ శ్రీదేవి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ సభలో బీఆర్ఎస్ నాయకుల వినతి

శాలిగౌరారం : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని పెర్కకొండారం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో వారు పాల్గొని ఈ మేరకు అధికారులకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు దుబ్బ వెంకన్న, యామగాని వెంకన్న, నూక జానయ్య, మాచర్ల అంజయ్య, దేవరకొండ సైదులు, నాగరాజు, అంజిబాబు పాల్గొన్నారు.

'మాచన'కు టీఎంసీ అవార్డు

నీలగిరి, జనవరి 22 : ఉద్యోగం చేస్తూనే సమాజ హితం కోసం పొగాకు నియంత్రణకు కృషి చేస్తున్న మాచన రఘునందన్‌కు ముంబైలోని టాటా మెమోరియల్ సెంటర్(టీఎంసీ) అవార్డును ప్రకటించింది. పౌరసరఫరాల శాఖలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తాసీల్దార్‌గా పని చేస్తున్న రఘునందన్ 22 ఏండ్లుగా పొగాకు నియంత్రణకు చేస్తున్న అసాధారణ కృషికి గానూ అవార్డు అందిస్తున్నట్లు టీఎంసీ తెలిపింది. క్యాన్సర్ పరిశోధనకు కృషి చేసిన వారికి మాత్రమే అవార్డులు అందించే టీఎంసీ, ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూనే పొగాకు నియంత్రణ ద్వారా సమాజా హితం కోసం పాటుపడుతున్న తనకు అవార్డు అందజేయనున్నట్లు ఫోన్ ద్వారా సమాచారం అందించిందని మాచన రఘునందన్ విలేకరులకు తెలిపారు.

తోడేలు దాడిలో 12 మేకలు మృతి

చందంపేట(నేరేడుగొమ్ము), జనవరి 22 : నేరేడుగొమ్ము మండలంలోని బుగ్గతండాలో మేకల గుంపుపై తోడేలు దాడి చేయడంతో తండాకు చెందిన వాంకుణావత్ కుమార్‌కు చెందిన 12 మేకలు మృతి చెందాయి. అటవీ ప్రాంతంలో మేకలు మేత మేస్తుండగా తోడేలు దాడి చేసినట్లు బాధితుడు తెలిపాడు. దాంతో సుమారు రూ.90 వేల నష్టం వాటిల్లినట్లు వాపోయాడు.

'లక్ష డప్పులతో దరువేస్తాం'

నల్లగొండ సిటీ : హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న మందకృష్ణ మాదిగ నేతృత్వంలో లక్ష డప్పులతో దరువేస్తాం.. హక్కులను సాధిస్తామని ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునీల్ అన్నారు. బుధవారం కనగల్‌లో చైతన్య సభను నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్, కందుల మోహన్, శ్రీనివాస్, దుబ్బ సత్యనారాయణ, దేవేందర్, అంజయ్య, మారయ్య పాల్గొన్నారు.

24న విద్యుత్ వినియోగదారుల సదస్సు

నల్లగొండ సిటీ, జనవరి 22 : విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 24న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నల్లగొండలోని ఎస్ఈ కార్యాలయంలో సీజీఆర్ఎఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించనున్నట్లు ట్రాన్స్‌కో ఎస్ఈ వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం సదస్సుకు వచ్చే వినియోగదారులు తమ ఆధార్‌కార్డు, కరెంటుబిల్లు తీసుకొని రావాలని సూచించారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

గుర్రంపోడు, జనవరి 22: మండలంలోని కొప్పోలు గ్రామానికి చెందిన పోలె వెంకన్న అక్రమంగా నిల్వ ఉంచిన 10 బస్తాల రేషన్ బియ్యాన్ని పోలీసులు బుధవారం పట్టుకున్నారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మధు తెలిపారు.

తిరుమలగిరి(సాగర్) : మండలంలోని రంగుండ్ల గ్రామంలో రేషన్ డీలర్ ఆంగోతు రుక్మ కొడుకు ఆంగోతు శంకర్ రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించేందుకు బుధవారం తెల్లవారాజామున డీసీఎంలో లోడ్ చేస్తుండగా పట్టుకున్నట్లు సీఐ బీసన్న తెలిపారు. సుమారు 43 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని శంకర్‌పై, డీసీఎం డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట ఎస్ఐ వీరశేఖర్, ఆర్ఐ లక్ష్మీకాంత్ ఉన్నారు.

మిర్యాలగూడ : కేతావత్‌తండాకు చెందిన కోటమ్మ రేషన్ బియ్యాన్ని సేకరించి లారీలో తరలిస్తుండగా పట్టుకున్నట్లు వన్‌టౌన్ ఇన్‌చార్జి సీఐ నాగార్జున తెలిపారు. 50 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకొని నింతులు పోతుగంటి శ్రీనివాస్‌రావు, మచ్చ రవిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. కోటమ్మ పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఎస్ఐ సైదిరెడ్డి ఉన్నారు.

అర్హులందరికీ పథకాలు వర్తింపు

అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్లగొండ రూరల్, జనవరి 22: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నా పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తామని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని బుద్ధారం, అప్పాజీపేట గ్రామాల్లో జరిగిన గ్రామ సభల్లో పాల్గొని మాట్లాడారు. రాములబండ గ్రామ సభలో నల్లగొండ ఆర్డీఓ అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. ఖాజీరామామారం, పాతూరు, గుండ్లపల్లిలో జరిగిన గ్రామ సభల్లోనూ అర్హుల జాబితాలో తమ పేర్లు లేవంటూ ప్రజలు అధికారులను నిలదీశారు.

ఎంపీడీఓ కార్యాలయంలో ఆధార్ కేంద్రం

త్రిపురారం, జనవరి 22: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శాశ్వత ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ విజయకుమారి తెలిపారు. ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కొనసాగుతున్న ఆర్టిజన్ల దీక్షలు

నల్లగొండ సిటీ, జనవరి 22 : విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టీజన్స్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులు చేపట్టిన రిలే దీక్షలు బుధవారం మూడోరోజు కొనసాగాయి. సంఘం జేఏసీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సలీంపాషా, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి వారికి మద్దతు తెలిపారు. జిల్లా కన్వీనర్ పెరిక శేఖర్, కోచైర్మన్ రమేశ్, జాయింట్ సెక్రటరీ లింగస్వామి పాల్గొన్నారు.

ఇండ్లు కోల్పోతున్న వారికి పరిహారం ఇవ్వాలి

- మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

బాధితులతో మాట్లాడుతున్న నోముల భగత్‌కుమార్

నిడమనూరు, జనవరి 22 : మండల కేంద్రంలోని ఎన్ఎస్పీ క్యాంపు స్థలంలో ఉన్న ఇండ్లకు పరిహారం అందించిన తర్వాతే కూల్చివేయాలని సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ డిమాండ్ చేశారు. ఎన్ఎస్పీ క్యాంపులో నిర్మించిన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనం సమీపంలోని ఇండ్లను కూల్చేందుకు అధికారులు యత్నిస్తుండగా బాధితులు విషయాన్ని భగత్ దృష్టికి తీసుకెళ్లారు. దాంతో బుధవారం ఆయన ఇండ్లను పరిశీలించి తాసీల్దార్ జంగాల కృష్ణయ్యతో ఫోన్‌లో మాట్లాడారు. 59 జీఓ ద్వారా స్థలాలను సొంతం చేసుకునేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ నిర్దేశిత ధరను బాధితులు చెల్లించారని, వారికి పట్టాలు మంజూరు చేయకుండా, ప్రత్యామ్నాయం చూపకుండా ఇండ్ల కూల్చివేత సరికాదని పేర్కొన్నారు. అకస్మాత్తుగా ఇండ్లల్లోంచి వెళ్లగొడితే నిరుపేదల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. కలెక్టర్‌తో మాట్లాడి నష్టపరిహారం, మరో చోట స్థలం అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ బొల్లం జయమ్మ, నాయకులు బొల్లం రవియాదవ్, ఆదిమల్ల భాస్కర్, నూనె ఉపేందర్, బొమ్ము శివ ఉన్నారు.

నెల్లికంటి సత్యంకు ప్రముఖుల పరామర్శ

పార్వతమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మునుగోడు, జనవరి 22 : సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాతృమూర్తి పార్వతమ్మ ఇటీవల మృతి చెందారు. రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్, ట్రైకార్ మాజీ చైర్మన్ రాంచందర్‌నాయక్, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి ఎల్.శ్రవణ్‌కుమార్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మందుల సత్యం బుధవారం వారి ఇంటికి వెళ్లి పార్వతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట నాయకులు రావుల ఐలయ్య, కుండే వెంకటేశ్, బండారు శ్రీనివాస్, భిక్షం, శ్రీకాంత్, శంకర్ ఉన్నారు.

రైతులు సంఘటితంగా ఉంటే అధిక లాభాలు

ఉద్యానవనశాఖ జేడీ బాబు

నిమ్మగ్రేడింగ్ యంత్రాన్ని పరిశీలిస్తున్న జేడీ బాబు

కట్టంగూర్, జనవరి 22 : రైతులు సంఘటితంగా ఉండి వ్యవసాయ రంగంలో లాభాలు పొందాలని ఉద్యానవన జాయింట్ డైరెక్టర్ బాబు సూచించారు. బుధవారం మండలంలోని అయిటిపాముల గ్రామపంచాయతీ పరిధిలోని గంగాదేవిగూడెంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని ఆయన సందర్శించారు. నిమ్మ స్టోరేజీ యూనిట్, ప్రాసెసింగ్ యూనిట్, సోలార్ డయ్యర్స్ గురించి సంఘం నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతు ఉత్పత్తి దారుల కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట వ్యవసాయ శాస్త్రవేత్తలు సురేశ్ రెడ్డి, భరత్, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, అధికారులు శ్యాంసుందర్, శ్వేత, రిషిత, ఎఫ్‌పీఓ చైర్మన్ సైదమ్మ ఉన్నారు.

మున్సిపల్ పార్కులో విగ్రహాన్ని తొలగించాలని నోటీసులు

మిర్యాలగూడ, జనవరి 22: మిర్యాలగూడ ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఉన్న మున్సిపల్ పార్క్‌లో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని తొలగించాలని మున్సిపల్ అధికారులు బుధవారం విగ్రహ దిమ్మెకు నోటీసు అంటించారు. పార్క్‌లో రెండు మూడు రోజుల క్రితం దిమ్మె నిర్మించి విగ్రహాన్ని ప్రతిష్టించారు. అయితే అనుమతి లేకుండా విగ్రహం ఏర్పాటు చేశారనే ఫిర్యాదు రావడంతో దానిని తొలగించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. దాంతో మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, టీపీఓ సోమయ్య, అధికారులు విగ్రహాన్ని పరిశీలించారు. అయితే పార్కులో మున్సిపల్ పాలకవర్గం అనుమతితో విగ్రహం ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ తెలిపారు. అయితే పాలకవర్గం అనుమతి చెల్లదని, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఉన్న ఆర్‌అండ్‌బీ, మున్సిపల్, పంచాయతీరాజ్, టౌన్‌ప్లానింగ్ అధికారుల కమిటీ అనుమతి ఉండాలని కమిషనర్ చెప్పారు. విగ్రహాన్ని తొలగించకుంటే తామే తొలగిస్తామని ఆయన పేర్కొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే పార్కుల అభివృద్ధి

చందంపేట(దేవరకొండ), జనవరి 22 : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే దేవరకొండలోని ఖిల్లా వద్ద మున్సిపల్ పార్క్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గాజుల ఆంజనేయులు పేర్కొన్నారు. బుధవారం దేవరకొండ ఖిలా పార్క్‌ను బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే రూ.5కోట్లు మంజూరు చేసి పనులు చేపట్టిందని పేర్కొన్నారు. ఇటీవల పార్క్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు గొప్పలు చెప్పుకోవడం సరికాదన్నారు. కార్యక్రమంలో లోహిత్‌రెడ్డి, సత